e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME, Trademark, Food License (Fssai), ISI License, RNI, Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 31-8-2025 సంపుటి : 1 సంచిక :79 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

# రౌడీలు, గూండాలకు భయపడను

**అలాంటి తత్వం నాది కాదు**
**ప్రజల కోసం దేన్నయినా ఎదుర్కొంటా**
**కుటుంబ సభ్యులను చంపించే సంప్రదాయం మాకు లేదు**
**నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**



రౌడీలు, గూండాలకు భయపడే తత్వం తనకు లేదని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. రూరల్ ఎమ్మెల్యేను లేపేస్తే డబ్బే డబ్బు అంటూ నెల్లూరుకు చెందిన కొందరు రౌడీషీటర్లు మాట్లా డుతున్న ఓ వీడియో నిన్న సోషల్మీడియాలో వైరలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ ఆయన హత్య కుట్ర వీడియోపై మీడియాతో మాట్లాడారు. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. చదువుకునేటప్పుడు విద్యార్థులపై రౌడీయిజం చేస్తుంటే విద్యార్థి నేతగా ఎదుర్కొన్నానని చెప్పారు. తన కుటుంబ సభ్యులకు కూడా చాలా బెదిరింపులు వచ్చాయని, అయినా ఎవరికీ లొంగకుండా గట్టిగా నిలబడ్డా నని చెప్పారు. ప్రజలు, కార్యకర్తల కోసం ఎలాంటి పరిస్థితినైనా ఎదు ర్కొంటానని చెప్పారు. చివరి శ్వాస వరకు వారి కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. వైసీపీ సోషల్ మీడియా బెదిరింపులకు భయపడే వ్యక్తిని కాదన్నారు. ఆ పార్టీ సోషల్ మీడియాకు ఇది కొత్తేమీ కాదని పేర్కొన్నారు.

**వైసీపీ ఎందుకు స్పందించింది**

గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు ఈ వీడియో వైసీపీ ఎందుకు స్పందించిందని ఎమ్మెల్యే కోటంరెడ్డి ప్రశ్నించారు. ఆ వీడియోలో ఉన్న మాటలు నిజం కాదా అని ప్రశ్నించారు. తన సోదరుడు గిరిధర్ రెడ్డి కుట్ర చేశారని వారు ఆరోపిస్తున్నారని.. అయితే ఆస్తులు అంతస్తుల కోసం తోడబుట్టిన వారిని వేధించడం, సొంత కుటుంబ సభ్యులను చంపించే సంప్రదాయం తమది కాదన్నారు. అధికారం కోసం సొంతవాళ్లనే హతమార్చిన డీఎన్ఏ మీదని విమర్శించారు.


**పోలీసులు ఎందుకు చెప్పలేదు**

ఆ వీడియో చూశాక తాను షాక్కు గురయ్యానని కోటంరెడ్డి తెలిపారు. రౌడీషీటర్లు కొందరు జులై 1న మాట్లాడినట్లు తెలుస్తోందన్నారు. ఈ వీడియో గురించి ఎస్పీ కృష్ణకాంత్కి మూడు రోజుల ముందే సమాచారం ఉన్నట్లు మీడియాలో వచ్చిందని, అలాంటప్పుడు తనకు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఒక పౌరుడిగా అడుగుతున్నానని, పోలీసులు తనను ఎందుకు అప్రమత్తం చేయలేదని నిలదీశారు.



## అసమాన ప్రతిభతో దేశం తలెత్తుకునేలా చేశారు

'మీ అసమాన ప్రతిభతో క్రీడాభిమానులు తలెత్తుకునేలా చేశారు. గత ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన చేశారు. ఈసారి మీ ప్రదర్శన మరింత మెరుగ్గా ఉంటుందని భావిస్తున్నా' అని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ భారత మహిళా క్రికెటర్లతో చెప్పారు. 'బ్రేకింగ్ బౌండరీస్ విత్ నారా లోకేశ్' పేరిట భారత మహిళా క్రికెటర్లతో రాడిసన్ బ్లూ హోటల్‌లో శుక్రవారం ముఖాముఖి నిర్వహించారు. లోకేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి మూడు శాతం క్రీడా కోటా అమలు చేయాలని నిర్ణయించామన్నారు. 'క్రీడలను ప్రోత్సహించడంలో చంద్రబాబుకు ప్రత్యేకమైన చరిత్ర ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో ఆఫ్రో ఏషియన్ గేమ్స్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు.



## బుల్లెట్ ట్రైన్లో ప్రధాని

**జపాన్లో పర్యటిస్తున్న మోడీ**

భారత ప్రధాని నరేంద్ర మోడీ జపాన్ పర్యటనలో బిజీ బిజీ ఉన్నారు. జపాన్ ప్రధాని షిగేరు ఇషిబాతో కలిసి టోక్యో నుంచి 370 కిలోమీటర్ల దూరంలో ఉన్న సెండాయ్కు బుల్లెట్ రైలులో ప్రయాణించారు. " భారత ప్రధానమంత్రి మోదీతో సెండాయ్కు వెళ్తున్నానని మోదీతో తన ప్రయాణ చిత్రాలను పంచుకుంటూ జపాన్ ప్రధాని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అంతకు ముందు ప్రధాని మోడీ 16 జపాన్ ప్రిఫెక్చర్ల గవర్నర్లను కలిశారు. రాష్ట్ర - ప్రిఫెక్చర్ సహకారం సామర్థ్యాన్ని ఈ సందర్భంగా హైలైట్ చేశారు. 15వ వార్షిక ఈ ఇండియా - జపాన్ సమ్మిట్ సందర్భంగా ప్రారంభించిన రాష్ట్ర - ప్రిఫెక్చర్ భాగస్వామ్య చొరవ కింద చర్యలు తీసుకోవాలని ప్రధాని మోడీ కోరారని జపాన్ ప్రధాని తన ట్వీట్లో రాసుకొచ్చాడు. ఇదిలా ఉంటే భారత దేశంలో హై-స్పీడ్ రైలు నెట్ వర్క్ విస్తరించాలనే ఆశయాన్ని ప్రభుత్వం ఆవిష్కరిం చిందని నరేంద్ర మోదీ అన్నారు. జపాన్ దినపత్రిక ది యోమియురి శింబునక్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. "ముంబై-అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు ప్రాజెక్టు పనులు ప్రారంభమవు తున్న సమయంలో, మేము ఒక పెద్ద ఆశయాన్ని ఆవిష్కరించామని ప్రధాని మోడీ చెప్పుకొచ్చారు.



## నీటి విలువ తెలియజేద్దాం..

**చిన్నారులు, యువతకు అవగాహన కల్పించండి**

**ఇరిగేషను ప్రభుత్వం పెడుతున్న ఖర్చు తెలియాలి**
**ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం**
**కుప్పంలో కృష్ణమ్మకు సీఎం జలహారతి**
**సంప్రదాయ పద్ధతిలో పసుపు, కుంకుమ సమర్పణ**


చిన్నారులకు, యువతకు నీటి విలువ, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పించడంతోపాటు చరిత్ర కూడా తెలియచెప్పాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద కృష్ణమ్మకు ఇవాళ ఆయన జల హారతి ఇచ్చారు. హంద్రీ-నీవా కాల్వల విస్తరణ పనుల ద్వారా కుప్పం చివరి భూములకు కృష్ణా జాలాలు చేరాయి. శ్రీశైలం నుంచి 738 కిలో మీటర్లు ప్రయాణించి కుప్పానికి కృష్ణమ్మ చేరుకుంది. పంచె కట్టుకుని సంప్రదాయ పద్ధతిలో కృష్ణమ్మకు చంద్రబాబు జలహారతి ఇచ్చారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకమ సమర్పించ్చారు. అదే సమయంలో కుప్పంలోని మొత్తం 60 చోట్ల ప్రజలు జల హారతులు ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం టీడీపీ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

**లైవ్లో ప్రజలకు చూపించండి**

అనంతరం కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ను సీఎం చంద్రబాబు సందర్శించారు. మల్యాల ఎత్తిపోతల నుంచి కృష్ణా జలాలు కుప్పానికి చేరుకున్న తీరును వివరిస్తూ ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటుచే స్థాయిలో నింపారో సీఎంకు వివరించారు.

## 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు!

**కేబినెట్ భేటీలో షెడ్యూల్ ఖరారు**




ఏపీ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. వచ్చే నెల 18 నుంచి అసెంబ్లీ సమావే శాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. 10 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. సెప్టెంబర్ 4న జరిగే కేబినెట్ భేటీలో అసెంబ్లీ సమావేశాల షెడ్యూల్ ఖరారు చేయనున్నారు. ఆ సమావేశంలోనే మంత్రులకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై అసెంబ్లీలో విశేష చర్చ జరిగే అవకాశముంది. బనకచర్ల ప్రాజెక్టు, ఇతర రాజకీయ, పాలనా అంశాలపై ప్రత్యేకంగా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని పనిచేయడమే సుపరిపాలన



వైకాపా ప్రభుత్వం మాపై కక్షతో అనేక పనులు నిలిపివేసిందని ఏపీ పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరులో పర్యటించిన ఆయన.. 15వ డివిజన్ రౌండ్ తూము వద్ద రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని పనిచేయడమే సుపరిపాలన అన్నారు. నెల్లూరులో 6 వాటర్ ప్లాంట్ల ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తామని చెప్పారు. జిల్లాలో మరికొన్ని బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైల్వే ట్రాక్‌ల వద్ద అండర్‌పాస్ బ్రిడ్జిల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. డ్రెయిన్ల పనులు 10 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు.



## ఐఏఎస్ శ్రీలక్ష్మిని నేనేం అనలేదు

**- వైకాపా నేత భూమన కరుణాకరరెడ్డి**
**- జైల్లో ఎంపీ మిథున్‌రెడ్డితో ములాఖత్**

సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిపై తాను ఎలాంటి కామెంట్ చేయలేదని తితిదే మాజీ ఛైర్మన్, వైకాపా నాయకుడు భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. మద్యం కుంభకోణం కేసులో రాజమహేంద్రవరం జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డితో శుక్రవారం భూమన, మాజీమంత్రి ధర్మాన కృష్ణదాస్‌లు ములాఖత్ అయ్యారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు.

# 15వ ఆరిక సంఘం నిధులు విడుదల చేయాలి

గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, పెండింగ్‌లో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ యలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ కోరారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం కేంద్రం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం విడుదల చేసిన నిధులను దారి మళ్లించిందని గుర్తు చేశారు. తద్వారా గ్రామాల్లో సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందిపడ్డారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులు సెప్టెంబరులో విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం చెప్పిందని, అదే జరిగితే గ్రామ పంచాయతీలు మరింతగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ నిధులు, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీల గౌరవ వేతనాలు ఇవ్వాలని కోరారు. తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు చెంపుల



సత్యనారాయణరెడ్డి, సర్పంచుల సంఘం తెలంగాణ గౌరవాధ్యక్షుడు నరేంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో సౌకర్యాలు కల్పిస్తే పర్యావరణ హితానికి తోడ్పాటు అందించిన వారమవుతామన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, వేణుగోపాల్, మురళి, అనిల్ పాల్గొన్నారు.

# బాబు భగీరథ ప్రయత్నం ఫలించిన వేళ!



ఎక్కడి శ్రీశైలం.. ఎక్కడి కుప్పం? మధ్యలో 738 కిలోమీటర్ల దూరం. ప్రతిపక్ష వైసీపీ పాలనలో మధ్యలో అయిదేళ్లు నిర్లక్ష్యం. ఈ అయిదేళ్లకు అటు అయిదేళ్లు, ఇటు ఏడాది.. ఆరేళ్లపాటు సాగిన చంద్రబాబు భగీరథ ప్రయత్నం. హంద్రీ - నీవా బ్రాంచి కాలువ రూపంలో ముఖ్యమంత్రి సంకల్పం సాకారమైంది. కృష్ణమ్మ పరుగులు పెట్టి వచ్చి కరువు నేల కుప్పాన్ని పావనం చేస్తోంది. ఒక్క కుప్పమే కాదు.. హంద్రీ-నీవా సుజల స్రవంతి కాలువ ఒడ్డున నిలబడిన రాయలసీమ మొత్తం పచ్చగా కళకళా చిరునవ్వులు చిందిస్తోంది. అదే కాలువ ఒడ్డున కుప్పం మండలం పరమసముద్రం చెరువు సమీపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం నాడు జలహారతి ఇవ్వనున్నారు. ఆయనతో కలిసి నియోజకవర్గ ప్రజలందరూ గలగలా ప్రవహిస్తున్న కృష్ణమ్మకు సభక్తికంగా ప్రణమిల్లనున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 1999 జూలై 9న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీ-నీవాకు శంకుస్థాపన చేశారు. 2014-2019 మధ్య రూ.4,183 కోట్లు వ్యయం చేసి ప్రాజెక్టు నిర్మాణాన్ని పరుగులు పెట్టించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుకు నాటి పాలకులు గ్రహణం పట్టించి, రాయలసీమ మీద కక్షపూరితంగా వ్యవహరించారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 100 రోజుల్లో ప్రధాన కాలువ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తిచేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు. హంద్రీ-నీవా ప్రధాన కాలువ కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల గ్రామ సమీపంలోని శ్రీశైలం ఆనకట్ట జలాశయంనుంచి ప్రారంభమవుతుంది. పుంగనూరు బ్రాంచి కెనాల్ 207.800వ కిలోమీటరు వద్ద పెద్దపంజాణి మండలం అప్పినపల్లె సమీపంలో కుప్పం బ్రాంచి కాలువ ప్రారంభమై 123 కిలోమీటర్లు ప్రయాణించి చిట్టచివరి గమ్యస్థానమైన కుప్పం మండలం పరమసముద్రం చెరువులో ఈ కాలువ కలుస్తుంది. ఈ కాలువను 215 క్యూసెక్కుల సామర్థ్యంతో, రూ.197 కోట్ల వ్యయంతో నిర్మించారు. గత నెల 17వ తేదీన కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీ-నీవా కాలువలోకి నీటిని విడుదల చేశారు. ఆ నీళ్లు 738 కిలోమీటర్లు ప్రయాణించి ఈనెల 23వ తేదీ అర్ధరాత్రి రామకుప్పం మండలం వర్దికుప్పం వద్ద కుప్పం నియోజకవర్గంలో ప్రవేశించాయి. శాంతిపురం, గుడుపల్లె మండలాల మీదుగా కుప్పం మండలంలోని గమ్యస్థానమైన పరమసముద్రం చెరువుకు ఈనెల 25వ తేదీన కృష్ణా జలాలు చేరుకున్నాయి. వీటితో కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లోని 8 మండలాల పరిధిలో వున్న 110 చెరువులు నింపనున్నారు. తద్వారా 6,300 ఎకరాల భూమికి నీళ్లందనున్నాయి. 4.02 లక్షలమందికి తాగునీటి లభ్యత కలగనుంది.

# సివిల్ సర్జన్ స్పెషలిస్టులకు ప్రమోషన్ ఇస్తూ ఏపీ ప్రభుత్వ ఉత్తర్వులు

ప్యానల్ ఇయర్‌కు సంబంధించి సివిల్ సర్జన్ స్పెషలిస్టులకు ప్రమోషన్ ఇస్తూ ఏపీ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో.. ప్రస్తుతం నెల్లూరు జిల్లా రాపూర్ సీహెచ్ సీ లో పనిచేస్తున్న డాక్టర్ వి సరస్వతిని నరసాపురం పశ్చిమ గోదావరి జిల్లా ఏహెచ్ కు బదిలీ చేశారు. డాక్టర్ ఎం ఉషాబాలను ఎంసిహెచ్ ఒంగోలు నుంచి, ఏహెచ్ కావలి నెల్లూరు జిల్లాకు బదిలీ చేశారు. డాక్టర్ ఎన్ శైలజను ఏహెచ్ ధర్మవరం అనంతపురం నుంచి, ఏహెచ్ ఎమ్మిగనూరు కర్నూలు జిల్లాకు బదిలీ చేశారు. డాక్టర్ ఎన్ వనజ కుమారిని సిహెచ్‌సి ఏళేశ్వరం ఈస్ట్





గోదావరి నుంచి, ఏహెచ్ రంపచోడవరంకు బదిలీ చేశారు. ఆర్డర్ అందుకున్న పదిహేను రోజుల్లోగా ఆయా స్థానాల్లో జాయిన్ కావాలని ఆదేశిస్తు ఉత్తర్వులు జారీ చేశారు వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంపి కృష్ణబాబు. అటు, ఢిల్లీలో ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ఉన్న లవ్ అగర్వాల్‌ను మినిస్టరీ ఆఫ్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అడిషనల్ సెక్రటరీగా నియమించడంతో ఆయన్ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సివిల్‌సప్లైస్ కమిషనర్ సౌరభ్ గౌర్‌కు ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి

- గతం కంటే మిన్నగా రైతులకు మెరుగైన సౌకర్యం కల్పించాలి...
- పదవి బాధ్యతలను పొందినవారు పార్టీకి ప్రతిష్ఠతిచ్చేలా చేయండి
- ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి
- ఘనంగా ఏఎంసి, పి.ఏ.సి.యస్ చైర్మన్లు, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం మహోత్సవం

**కావలి : గాయత్రి వార్తలు**

నూతన కార్యవర్గం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని, గతం కంటే మిన్నగా రైతులకు జరిగిన సేవలు చేయాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చెప్పారు.. శనివారం మధురపాడు లో ఉన్న ఏఎంసీ మార్కెట్ యార్డులో పిఏ సి యస్, ఏఎంసి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ గా పోతుగంటి అలేఖ్య 13 మంది డైరెక్టర్లతో ప్రమాణస్వీకారం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహాయక సంఘం మద్దూరుపాడు చైర్మన్ గా గుంటూరు మల్లికార్జున ఇద్దరు డైరెక్టర్లు తో ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే సమక్షంలో చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్లు, డైరెక్టర్లను ఎమ్మెల్యే కృష్ణారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతాంగం కోసం గిట్టుబాటు ధర లేనప్పుడు, వారికి ధైర్యం కల్పించాలని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కోరారు. 1964 మార్కెటింగ్ చట్టం ప్రకారం ప్రతి నియోజకవర్గంలో ఏఎంసీని ఏర్పాటు చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేంత వరకు ఆరు నెలల పాటు ఉచితంగా గోడౌన్లను ఇస్తారు. ఆరు నెలలు దాటిన తర్వాత 20 పైసల వడ్డీతో ఇంకా కొంతకాలం కూడా గోడౌన్లలో ఉంచుకునే అవకాశం కల్పిస్తారు. పంటల రూపేణా కొంత సెస్‌ను వసూలు చేసి, ఆ మొత్తాన్ని రైతాంగం కోసం ఖర్చు చేస్తారు. గోడౌన్స్ నిర్మాణం, పశువులకు టీకాలు వేయించడం, రైతులను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపడుతామన్నారు.

ఏ పంటలు వేస్తే అనుకూలంగా ఉంటుందో సెమినార్ల ద్వారా తెలియజేస్తారు. కావలి ఏఎంసీలో భూసార పరీక్షలు చేయించుకోవడానికి ఒక విభాగం ఉందని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి తెలిపారు. కావలి నియోజకవర్గంలో భూసార పరీక్షల ద్వారా రైతులకు తగిన సూచనలు ఇవ్వడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందవచ్చని సూచించారు. మద్దూరుపాడు సొసైటీ ద్వారా వచ్చే సెస్‌లో 20 శాతం కావలి ఏఎంసీ ద్వారా ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. కావలి మార్కెటింగ్ యార్డ్‌లో ఇప్పటికే రూ. 16 కోట్లు ఉన్నాయి. కొత్త



గోడౌన్ల నిర్మాణానికి నివేదికలు ప్రారంభమయ్యాయి. అలేఖ్య మున్సిపాలిటీ నడిపిన అనుభవం ఉంది కాబట్టి ఆమెను చంద్రబాబు నాయుడు , లోకేష్ సూచించారు. కొత్త గోడౌన్ల నిర్మాణానికి కావలితో పాటు, బోగోలు, అల్లూరు మండలాల్లో కూడా నివేదికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కోరారు. అతి తొందరలో ఇక్కడ నీటిని టెస్ట్ చేసే కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మద్దూరుపాడు సహకార సొసైటీ ద్వారా రైతన్నకు ఉపయోగపడే పనులు చేస్తారని, వారికి సేవలు అందిస్తారని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి తెలిపారు. అలేఖ్య ఆధ్వర్యంలో కావలి మార్కెటింగ్ అభివృద్ధి చెందుతుందని, ఆమె కష్టపడతారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, అధికారులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## 130 రాజ్యాంగ సూత్రాలకు సమాధి





రాజ్యాంగానికి సవరణ చేసేందుకు పార్లమెంటుకు గల అధికారాలు, అందుకు అనుసరించవలసిన విధానాన్ని అధికరణ 368 విశదీకరించింది. ఆ అధికరణ లోని నిబంధన 2, ఇతర విషయాలతో పాటు ఇలా ఉన్నది: 'రాజ్యాంగంలో ఏమి పేర్కొన్నప్పటికీ ఈ రాజ్యాంగంలోని ఏ అంశాన్ని అయినా సవరించే, లేక మార్పు చేసే, లేక తొలగించే రాజ్యాంగబద్ధమైన అధికారం పార్లమెంటుకు ఉంటుంది. రాజ్యాంగ సవరణ విధానం ఈ క్రింద ఉదహరింపబడిన విధంగా ఉంటుంది. "రాజ్యాంగ సవరణకు ఉద్దేశించిన బిల్లును లోక్‌సభలో గాని, లేక రాజ్యసభలో గాని మాత్రమే ప్రవేశపెట్ట వలెను. ఆ బిల్లును సభకు హాజరైన వారిలో మూడింట రెండు వంతుల మంది ఆమోదించవలెను. ఆ విధంగా ఆమోదించిన వారి సంఖ్య సభ మొత్తం సభ్యుల సంఖ్యలో సగం కన్న ఎక్కువగా ఉండవలెను. లోక్‌సభలోను, రాజ్యసభలోను ఇదే విధంగా ఆమోదింపవలెను. ఆ విధంగా రెండు సభలు ఆమోదించిన తరువాత ఆ బిల్లును రాష్ట్రపతికి పంపవలెను. రాష్ట్రపతి ఆ బిల్లును తప్పనిసరిగా ఆమోదించవలెను. అప్పుడు బిల్లులో ఉదహరింపబడిన విధంగా రాజ్యాంగం సవరింపబడుతుంది".రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందగల సంఖ్యా బలం ఎన్డీఏ ప్రభుత్వానికి పార్లమెంటు ఉభయ సభలలోనూ లేదు. లోక్‌సభలో ఎన్డీఏ సభ్యులు 293 (మొత్తం సభ్యుల సంఖ్య 543) మంది మాత్రమే కాగా రాజ్యసభలోనూ పాలక కూటమికి కేవలం 133 మంది సభ్యులే (మొత్తం సభ్యుల సంఖ్య 245) ఉన్నారు. ఏ సభలో నైనా ఒక బిల్లు ఆమోదం పొందాలంటే, సభ్యులు అందరూ సభకు హాజరై బిల్లుపై ఓటింగ్‌లో పాల్గొంటే మూడింట రెండు వంతుల మంది సభ్యులు బిల్లుకు అనుకూలంగా ఓటువేసినప్పుడు మాత్రమే అది చట్ట ప్రతిపత్తి పొందడానికి అర్హమవుతుంది (ఓటింగ్‌కు హాజరైన వారిలో మూడింట రెండు వంతుల మంది ఆ సవరణ బిల్లును ఆమోదించాలి. ఆ విధంగా ఆమోదించిన వారి సంఖ్య మొత్తం సభలోని స్థానాలలో సగం కన్నా ఎక్కువగా ఉండాలి. ఉదాహరణకు ఒక సభలో మొత్తం సభ్యుల సంఖ్య 300 అనుకుందాం. సభకు 150 మంది హాజరయినారు. వారిలో 100 మంది ఆ సవరణను ఆమోదించారు. అయినా ఆమోదించినట్లు కాదు. ఎందుకంటే ఆ సవరణ మొత్తం సభ్యులలో మెజారిటీ ఆమోదం పొందలేదు కనుక. సభకు కనీసం 200 మంది హాజరై వారిలో 151 మంది ఆ సవరణను ఆమోదిస్తే సభ ఆమోదం పొందినట్లుగా పరిగణితమవుతుంది. ఉభయ సభలలోను ఇదే విధంగా ఆమోదం పొందాలి. ఇలా ఏ సభలోను ఆమోదం పొందలేక పోతే రాజ్యాంగ సవరణ వీగిపోయినట్లే). అయితే ప్రస్తుత రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందేందుకు అవసరమైన మెజారిటీ పాలక ఎన్డీఏకు ఏ సభలోనూ లేదు. ప్రతిపక్షాలు అన్నిటికీ కలిపి లోక్‌సభలో 250 మంది సభ్యులు, రాజ్యసభలో 120 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. కనుక ఆ రాజ్యాంగ సవరణ బిల్లు ఏ సభలోను ఆమోదం పొందలేదు. లోక్‌సభలో 182 మంది సభ్యులు, రాజ్యసభలో 82 మంది సభ్యులు ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేస్తే అది ఆమోదం పొందదు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ప్రతిపక్షాలు అన్నీ ఎన్డీఏకు వ్యతిరేకంగా లేవు. వైఎస్‌ఆర్‌సీపీ, బిజూ జనతాదళ్, భారత రాష్ట్ర సమితి, బహుజన్ సమాజ్ పార్టీ, ఇంకా కొన్ని చిన్న పార్టీలు ఎన్డీఏ ప్రభుత్వానికే మద్దతునిస్తున్నాయి. ఏఐటీసీ, ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్డీఏను వ్యతిరేకిస్తున్నాయి. అయితే ఇండియా కూటమికి వాటి మద్దతు అంశాల ప్రాతిపదికన ఉంటుంది. ఈ పరిస్థితులలో ఎన్డీఏ ప్రభుత్వం 'రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు-2025'ని పార్లమెంటులో ప్రవేశపెట్టింది. వెన్వెంటనే ఆ బిల్లును సంయుక్త పార్లమెంటరీ సంఘం పరిశీలనకు నివేదించారు. చాలా సరళంగా కన్పిస్తున్న ఈ బిల్లు లక్ష్యమేమిటి? ఐదు సంవత్సరాలు, అంతకు మించి జైలుశిక్షకు అర్హమయ్యే నేరాభియోగాలతో అరెస్టయిన మంత్రులు (ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సైతం) జైలులో 30రోజులు ఉంటే పదవీచ్యుతులు అవుతారు. ఆ ముప్పై రోజులలో దర్యాప్తు పూర్తికావడం అసాధ్యం. చార్జిషీటును దాఖలు చేయడమూ జరిగే పని కాదు. ఆరోపణలు ఉండవు, విచారణ జరగదు, శిక్ష నిర్ధారణ కాదు. అయినప్పటికీ 31వ రోజున 'నేరస్తుడు' అనే కళంకంతో పదవిని కోల్పోతాడు! ఈ రాజ్యాంగ సవరణ బిల్లు రాజ్యాంగ, రాజకీయ నైతికతకు పరాకాష్ఠ అని భారతీయ జనతా పార్టీ ఘోషిస్తోంది. ఏమిటి ఆ పార్టీ వాదన? 'అవినీతిపరుడు' అయిన ఒక మంత్రిని పదవి నుంచి తొలగించడం కంటే ఉన్నతాదర్శం మరేముంటుంది? ఒక మంత్రి (లేదా ముఖ్యమంత్రి) జైలు నుంచి పరిపాలన చేయవచ్చా? చెప్పవచ్చిన దేమిటంటే బీజేపీ దృష్టిలో ఈ బిల్లును సమర్థించే వారు నిజమైన దేశభక్తులు, జాతీయవాదులుబీ వ్యతిరేకించే వారు జాతి వ్యతిరేకులు, అర్బన్ నక్సల్స్, పాకిస్థానీ ఏజెంట్లు.ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో నేర విచారణ చట్టం అమలవుతున్న తీరు తెన్నులు తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నాయి. న్యాయం సమకూరడమనేది సందేహాస్పదమవుతోంది. ఎందుకో చూద్దాం: జీఎస్టీ చట్టాలతో సహా అన్ని చట్టాలను రాజకీయ ప్రత్యర్థులపై ఆయుధాలుగా ప్రయోగిస్తున్నారుబీ (కానిస్టేబుల్‌తో సహా) ఏ పోలీసు అధికారి అయినా వారంట్‌తోనో లేక వారంట్ లేకుండానో ఏ వ్యక్తినైనా అరెస్ట్ చేయవచ్చు... కేసు పెట్టదగిన నేరానికి పాల్పడినట్టు ఎవరిపైన అయినా సహేతుకమైన అనుమానం ఉంటే సదరు వ్యక్తిని అరెస్ట్ చేసే అధికారం పోలీసులకు ఉన్నదిబీ 'బెయిల్ అనేది నియమం, జైలు అనేది మినహాయింపు' అని జస్టిస్ కృష్ణయ్యర్ ధర్మ ప్రవచనం చేసినప్పటికీ ట్రయల్ కోర్టులు బెయిల్ మంజూరు చేసేందుకు ఇష్టపడడం లేదుబీ ప్రథమ విచారణలో హైకోర్టులు బెయిల్ మంజూరు చేయవు. ఏదో ఒక సాకుతో బెయిల్ ఇవ్వకుండా విచారణ కొనసాగించి, 60-90 రోజుల అనంతరం బెయిల్ మంజూరు చేయడం పరిపాటిగా ఉన్నదిబీ ఈ శోచనీయ వ్యవహారాల ఫలితంగా దేశ సర్వోన్నత న్యాయస్థానంలో రోజూ డజన్ల కొద్దీ బెయిల్ పిటిషన్లు దాఖలవుతున్నాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే సుప్రీంకోర్టు సైతం ట్రయల్ కోర్టు విధులు నిర్వర్తించవలసి వస్తోందిబీ 130వ రాజ్యాంగ సవరణ బిల్లులో ప్రధానమంత్రిని కూడా చేర్చడం హాస్యాస్పదం. ఏ పోలీసు అధికారీ ప్రధానమంత్రిని అరెస్ట్ చేసేందుకు సాహసించడు. ఈ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయేలా చేసేందుకు అవసరమైన సంఖ్యా బలాన్ని ఇండియా కూటమి, తృణమూల్ కాంగ్రెస్ సులువుగా కూడగట్టుకోగలుగుతాయి. అయినప్పటికీ ఈ బిల్లుకు పార్లమెంటు ఆమోదం పొందడం ఖాయమనే ఆత్మ విశ్వాసంతో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నది. ఉభయ సభలలోను కొన్ని ప్రతిపక్షాల లేదా ఎంపీల మద్దతు పొందగల ఉపాయమేదో ప్రభుత్వానికి ఉన్నట్టుగా ఉంది. బహుశా, ఓటింగ్ రోజున కొంత మంది విపక్ష ఎంపీలు 'అదృశ్యమయ్యే' చాణక్యానికి ప్రభుత్వం పాల్పడవచ్చు.

# విజయవాడలో బిజెపి స్ఫూర్తి సభ నందు పాల్గొన్న కోలా ఆనంద్



శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు: సంచార జాతులు, సదాచార వారసులు, సంస్కృతికి వారధులు అనే భావనతో సంచార జాతుల వికాసం కోసం నేడు విజయవాడలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న స్ఫూర్తి సభ లో భారతీయ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, భారతీయ జనతా పార్టీ రాజ్యసభ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షులు సునీల్ కుమార్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మిట్ట వంశీతో పాల్గొనడం జరిగినది. రాష్ట్రంలో ఉన్న అనేక సంచార జాతులు పాల్గొన్న ఈ సభలో వారి యొక్క అభివృద్ధి కోసం, వాళ్ళ ఆశయాల కోసం తీసుకోవలసిన ప్రణాళికలపై,అదేవిధంగా మన సంస్కృతిలో భాగమైన వాళ్లను రక్షించడం కోసం తీసుకోవలసిన విధి విధానాలపై సభలో చర్చించడం జరిగినది.

# ఆంధ్రప్రదేశ్ దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులను స్వాగతించిన పులి రామచంద్ర.



శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు : ఈరోజు శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మరియు రాష్ట్ర దేవాంగ ప్రముఖులకు ముందుగా చాముండేశ్వరి దేవి ఆలయంలో పూజలు నిర్వహించి, భాస్కరపేటలో విజయ గణపతి ఆలయంలో ఈరోజు గణేష్ నిమజ్జనం సందర్భంగా ముఖ్య అతిథులుగా దేవాంగ సంక్షేమ పెద్దలు, అనంతరం శ్రీకాళహస్తీశ్వరుని జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి, దర్శన భాగ్యాన్ని కలిగించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యువత అధ్యక్షులు పులి రామచంద్ర. అనంతరం శ్రీకాళహస్తి లోని భాస్కరపేటలో విజయ్ గణపతి ఆలయంలో ఈరోజు నాలుగో రోజు సందర్భంగా గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న దేవాంగ ప్రముఖులు మరియు బండారు రవి, గౌరాబత్తుని జగదీష్ ,పులి హేమ సుందర్,గుంటూరు నాగరాజు, అప్పిని సుధాకర్, కటికల రమేష్, పులి హరి, పులి సుమంత్ కుమార్ పేనేటి మోహనకృష్ణ వి సుధాకర్ రెడ్డి మరియు యువత,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి సీఐ నాగార్జునరెడ్డి సూచనలు

శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు:



వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం ఆయన వినాయక కమిటీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. గణపతి మండపాలకు విద్యుత్ తీగలను ఎవరూ అనవసరంగా ముట్టుకోకుండా చూసుకోవాలన్నారు. కవర్ లేని హాలోజన్, లాంపులను వాడవదన్నారు. రాత్రి సమయంలో ముగ్గురు వాలంటీర్లు మండపంలో నిద్రించాలన్నారు. ఇక మండలపాల వద్ద పందులు, కుక్కలు రాకుండా స్టేజీ కింద ఖాళీ స్థలంలో చెక్కతో మూసి ఉంచాలన్నారు. ఇక మండపాల వద్ద అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే బాణాసంచ తదితర వస్తువులను ఉంచరాదని తెలిపారు. మండపాల వద్ద జరిగే కార్యక్రమాలు రోడ్డుపైకి రాకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి సమయంలో మండపాలను మూసే సమయంలో నూనె దీపం విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని చెప్పారు. వినాయక మండపాల వద్ద కొత్త వస్తువులు, బ్యాగులు, బ్రీఫ్‌కేసులు, బొమ్మల వస్తువలపై నిఘా ఉంచాలన్నారు. అందులో పేలుడు పదార్థాలు ఉండే అవకాశం ఉందని చెప్పారు. ప్రతిరోజు మండపాలను కమిటీ సభ్యులు సోదా చేసి ఏదైనా అనుమానిత వస్తువులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. భక్తులు తమ వెంట తెచ్చే లగేజీ, బ్యాగులను మండపాల వద్ద అనుమతించకూడదన్నారు. ఇక మండపాల వద్ద వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు. ఆదివారం నిర్వహించే నిమజ్జన వేడుకలను డీజే లు టపాసులు బాణా సంచాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుని శాంతిభద్రతల సీసీ కెమెరాల పరిరక్షణల నడుమ ప్రశాంత వాతావరణంలో పూర్తిచేయాలని సీఐ నాగార్జునరెడ్డి సూచించారు.

# జీవో నెంబర్ ప్రకారం 58,59 పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి



గాయత్రి వార్తలు: 58, 59, జీవో ప్రకారం దరఖాస్తు చేసుకొని ఉన్న ప్రతి పేద కుటుంబానికి రెగ్యులరైజేషన్ పట్టాలు ఇవ్వాలి సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ డిమాండ్ శనివారం 31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్ ఫేస్ టు లో సిపిఎం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పరిష్కారం సర్వే బృందం ఆలకుంట మల్లయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ మాట్లాడుతూ 58 59 జీవో ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవాడికి రెవెన్యూ పటానికి మంజూరు చేయాలని ఆయన అన్నారు అలాగే గత 15 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని పక్కా ఇంటిని నిర్మాణం చేపట్టి ప్రభుత్వము దారిద్ర రేఖకు దిగువగా ఉన్న ప్రతి పేదవాడికి కావలసిన అన్ని రకాల అర్హతలు ఉన్న తెల్ల రేషన్, కార్డ్ ఓటర్ గుర్తింపు, ఇంటి పన్ను, నల్ల పన్ను, కరెంటు బిల్లు ప్రభుత్వ ఆదాయం అని సంబంధించిన అన్ని పనులు చెల్లిస్తూ ఉన్నారు. కానీ ఇప్పటికీ 15 సంవత్సరాలు గడుస్తున్న సైడ్ డ్రైన్, రోడ్ మంచినీటి కనెక్షన్ లేకపోవడం వలన అపరిశుభ్రమైన నీరు తాగుతూ రకరకాల అంటువ్యాధులకు గురవుతున్నారు వెంటనే వీరి యొక్క మౌలిక, స్థానిక సమస్యలు పరిష్కరించడంతోపాటు దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి రెవెన్యూ పట్టా మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో శివరాత్రి రాజు, మహిళా నాయకురాలు ప్రియాంక, రమా, రజియా, సాంబ లక్ష్మి,ఎల్ల స్వామి, సారయ్య, తిరుపతి, శేఖర్, కార్తీక్, యూసుఫ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రభుత్వంలో అన్నదాతలకు యూరియా కష్టాలు

- రైతులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని ప్రజా ప్రభుత్వం
- యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు
- జాతీయ రహదారిపై బేటాయించి నిరసన తెలిపిన రైతన్నలు
- రైతుల గోస ప్రభుత్వానికి పట్టేనా..?

గాయత్రి వార్తలు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో రైతులకు సరిపడా యూరియా అందించాలని కోరుతూ జాతీయ రహదారి 365 పై ధర్నాకు దిగారు. ఈ క్రమంలో రైతులు వేకువజామునే సొసైటీ కార్యాలయం వద్దకు చేరుకోగా యూరియా బస్తాలు రాలేదు అని తెలియడంతో మూకుమ్మడిగా కలిసి వెళ్ళి ధర్నాకు దిగారు. గత కొన్ని రోజులుగా పగలు రాత్రి అనే తేడా లేకుండా యూరియా బస్తాల కోసం తిరుగుతున్నామని అయిన కూడా ఒక్క బస్తా కూడా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వ్యవసాయానికి సరైన సమయంలో యూరియా అందక పంటలు నష్టపోతున్నామని ఆందోళన చెందుతున్నారు. జాతీయ రహదారిపై రైతులు ధర్నాకు దిగడంతో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. విషయం తెలుసుకున్న గూడూరు సిఐ సూర్య ప్రకాష్ , మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడి మరో రెండు రోజుల్లో యూరియా వస్తుందని



రైతులందరికీ అందించే ఏర్పాటు చేస్తామని రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

# గణనాథుని కృపతో మార్షల్ యూత్ సేవా పయనం- ఆబోతు రాజు యాదవ్

- మార్షల్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు

గాయత్రి వార్తలు: గత 28 సంవత్సరాలుగా గాంధీనగర్ వాసుల, ముఖ్యంగా 13వ వార్డు ప్రజల అనురాగం, సహకారంతో మార్షల్ యూత్ ఆధ్వర్యంలో గణనాథుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నందుకు మనస్ఫూర్తిగా ఆనందం వ్యక్తం చేస్తున్నాను.ప్రతి సంవత్సరం మీ అందరి తోడ్పాటుతో ఈ పండుగను ఘనంగా నిర్వహించగలుతున్నాం. ఇది మాకు ఒక గొప్ప గౌరవం, ఒక పవిత్రమైన బాధ్యత.మార్షల్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులుగా, గణనాథుని ఆశీస్సులతో మార్షల్ యూత్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాము. అదే సమయంలో బీసీ పవర్ రాష్ట్ర కమిటీ ద్వారా బీసీ హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తున్నాం.మా లక్ష్య బీసీలకు 42% రిజర్వేషన్లను సాధించడమే కాదు, వారి న్యాయమైన డిమాండలను నెరవేర్చడమే.ఈ ప్రయాణమంతా గణనాథుని కృపతోనే సాధ్యమైంది. భవిష్యత్తులో కూడా ఆ దేవుడి ఆశీస్సులు మార్షల్ యూత్ పై, బీసీ పవర్ పై ఉండాలని ప్రార్థిస్తూ... ఈరోజు ఘనంగా పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మార్షల్ యూత్ సభ్యులు, బీసీ పవర్ నాయకుడు



పాల్గొని గణనాథుని యొక్క కృప ను పొందినారు.. పాల్గొన్న వారిలో మార్షల్ యూత్ వ్యవస్థాపక సభ్యులు సంగినేని రవి దంపతులు, మార్షల్ సభ్యులు, బీసీ పవర్ జిల్లా యూత్ అధ్యక్షులు సంగినేని లకన్ కుమార్ ముదిరాజ్, మార్షల్ యూత్ వ్యవస్థాపక సభ్యులు పెంచాల యోగేశ్వర్, మాలోతు బన్నీ, బల్ల శివ, ఆబోతు సతీష్, ఆబోతు అశ్విత్, పైసా మిన్ను, పూజారి జి. నాగార్జున తదితరులు పాల్గొన్నారు జై బోలో గణేష్ మహారాజ్ కీ... జై!

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

గాయత్రి వార్తలు: మోదీ మాతృమూర్తిపై అవమానకర వ్యాఖ్యలు చేసిన రాహుల్‌ను ఖండించిన బీజేపీ ఊరుకొండ హైవేపై దిష్టిబొమ్మ దహనం బిహార్ ఎన్నికలలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు,శనివారం దామెర మండలం ఊరుకొండ గ్రామంలోని నేషనల్ హైవే పైన మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. బిహార్ ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మరియు ఆయన మాతృమూర్తిపై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను మండల



నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ మాట్లాడుతూ మోదీ తల్లిని అవమానించడం ద్వారా రాహుల్ గాంధీ తన సంస్కారం ఎంత దిగజారిపోయిందో నిరూపించుకున్నాడు. ప్రజలు గౌరవించే మాతృమూర్తిపై వ్యాఖ్యలు చేయడం రాజకీయ దౌర్భాగ్యం. మోదీ పై ఎన్ని అవమానాలు చేసినా ఆయన మరింతగా ఎదుగుతారని, ప్రజల గుండెల్లో మరింత స్థానం సంపాదిస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులారా గుర్తుపెట్టుకోండి పంచభూతాలకు మలినం అంటదు,మోదీని అవమానిస్తే ఆయన అంతకంతకు ఎదుగుతారు,ప్రజల హృదయాలను మరింత గెలుచుకుంటారు.”ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గందు ముఖేష్ గౌడ్, సుర చందర్, జిల్లా పరిషత్ సభ్యులు పావుదాల మధుకర్, జిల్లా నాయకులు గంకిడి బుచ్చిరెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జులు గోగుల సమ్మిరెడ్డి, గందు పరశురాం, ఎక్కలదేవి రమేష్, బూత్ అధ్యక్షులు నూకల రవీందర్, చేల్పూరి రాజు, నాయకులు గందు రాజు, గందు సాంబయ్య, గడ్డం కార్తీక్, సాంబారి విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడు సన్నిధిలో రాజేంద్రుడి ప్రత్యేక పూజ

విఘ్నాలు తొలగించే వినాయకుడి చల్లని చూపు అందరికీ ఉండాలని వేడుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.....

గాయత్రి వార్తలు: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నగరంలోని 58 వ డివిజన్ స్నేహ నగర్,59 వ డివిజన్ ఇందిరా నగర్,63 వ డివిజన్ రహమత్ నగర్,సోమిడి లలో గల వినాయక మండపాలలో గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుడి ఆరాధనతో ప్రతి ఇంట సంతోషం, ఐశ్వర్యం, అభివృద్ధి నిండాలని కోరుకుంటున్నాను. ఈ పండుగ మనలో భక్తి, శక్తి మాత్రమే కాక ఐకమత్యం, స్నేహభావాన్ని పెంపొందిస్తుంది. పర్యావరణానికి హాని కలగకుండా మట్టి గణపతులను ప్రతిష్ఠించడం ఆనందదాయకం. యువత పూజలతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలి. గణనాథుడి ఆశీస్సులతో వరంగల్ పశ్చిమ నగరం మరింత అభివృద్ధి సాధిస్తుంది అని అన్నారు.నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలందరికీ పూజ ఫలితం కలగాలని ఆయన కోరుకున్నారు.



ఈ పూజ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.



## శంకరవరప్రసాద్‌తో వెంకీ చేతులు కలిపేది అప్పుడే!

‘మన శంకరవరప్రసాద్ గారు’గా సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. హీరో వెంకటేశ్ ఇందులో ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నట్లు అనిల్ ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమా కోసం ఆయన వచ్చే నెల మధ్య నుంచి సెట్లోకి అడుగు పెట్టనున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లో మొదలు కానున్న ఈ కొత్త షెడ్యూల్ కోసం ఇప్పటికే సన్నాహాలు మొదలయ్యాయి. ఈ కథలో వెంకీ పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉందని.. చిరుతో పాటతో పాటు యాక్షన్ సీక్వెన్స్‌లోనూ భాగమయ్యే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. వినోదం, యాక్షన్ అంశాల మేళవింపుతో సాగే ఈ కుటుంబ కథా చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.



## ‘ప్రియురాలు పిలిచింది’.. ఆ పాత్రను స్టార్స్ తిరస్కరించారు..

2000 సంవత్సరంలో విడుదలై మ్యూజికల్ హిట్‌గా నిలిచిన చిత్రం ‘ప్రియురాలు పిలిచింది’. తమిళ సినిమా ‘కందుకొండైన్ కందుకొండైన్’ రీమేక్‌గా వచ్చిన ఈ చిత్రంలోని మమ్ముట్టి, అజిత్, ఐశ్వర్యారాయ్, టబు, అజిత్ వారి నటనతో ఆకట్టుకున్నారు. ఈ సినిమా రోజులను తాజాగా దర్శకుడు రాజీవ్‌మేనన్ గుర్తుచేసుకున్నారు. మమ్ముట్టి పాత్రను చాలామంది స్టార్స్ రిజెక్ట్ చేశారని తెలిపారు.
ఇందులో ఐశ్వర్యారాయ్‌కు జంటగా మమ్ముట్టి నటించిన విషయం తెలిసిందే. యుద్ధంలో కాలు కోల్పోయిన మేజర్ బాలా పాత్రలో ఆయన జీవించేశారు. అయితే ఆ పాత్రను చేయడానికి స్టార్స్ ఎవరూ అంగీకరించలేదట. “ఆ పాత్ర గొప్పతనమంతా అతడి నడకలోనే ఉంటుంది. కాలు కోల్పోయిన వ్యక్తిగా నటించడానికి ఎవరూ అంగీకరించలేదు. ఒక కాలు ఉన్న పాత్రలో నటించడం మాకు ఇష్టం లేదని మొహం మీదే చెప్పారు. కానీ, మమ్ముట్టి ఆ పాత్ర గురించి చెప్పగానే అంగీకరించారు. అది లోపంగా ఆయన భావించలేదు” అని చెప్పారు.ఇక ఈ సినిమా షూటింగ్ సమయంలోని సరదా జ్ఞాపకాలను కూడా రాజీవ్ పంచుకున్నారు. “మేజర్ యుద్ధంలో తన కుడి కాలును కోల్పోతారు. మమ్ముట్టి నడుస్తున్నప్పుడు కుడి వైపునకు వంగిఉండాలి. కానీ, కొన్నిసార్లు షూటింగ్‌లో మర్చిపోయి ఎడమ వైపునకు వంగి నడిచేవారు. మా అసిస్టెంట్ చెబితే మళ్లీ సరిచేసుకునేవారు. ఒక్కోసారి మాములుగా నడిచేవారు.. సన్నివేశం అయిపోయాక అందరికీ గుర్తొచ్చేది. ఈ షూటింగ్ అంతా సరదాగా గడిచింది” అని దర్శకుడు ఆ రోజులను గుర్తుచేసుకున్నారు. 2000 సంవత్సరంలో విడుదలైన ఈ సినిమా నేషనల్ అవార్డుతో పాటు ఫిల్మ్‌ఫేర్‌లను కూడా సొంతం చేసుకుంది. ఇందులోని పాటలు ఇప్పటికీ సోషల్ మీడియా రీల్స్‌లో ట్రెండింగ్‌లో ఉండడం విశేషం.

# బీర్ బిజినెస్ లో పార్ట్‌నర్గా తమన్నా..



తమన్నా, డయానా పెంటీ లీడ్ రోల్స్‌లో నటించిన వెబ్ సిరీస్ ‘డు యూ వనా పార్ట్‌నర్’. అర్చిత్ కుమార్, కాలిన్ దర్శకత్వం వహించారు. శుక్రవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. కొత్తగా బీర్ తయారీ వ్యాపారం ప్రారంభించిన ఇద్దరు స్నేహితురాళ్లు ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు అన్నది ఈ సిరీస్ మెయిన్ కాన్సెప్ట్. ‘బీర్ అనేది ఆల్కహాల్ కాదు.. అదొక ఎమోషన్’ అనే తమన్నా డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది. ఆ ఎమోషన్‌లో నిండా మునిగేసి ఉదయం లేట్‌గా లేచి ఆఫీస్‌కు వెళ్లడంతో ఉద్యోగం పోతుంది. దీంతో తన ఫ్రెండ్‌తో కలిసి బీర్ తయారీ బిజినెస్‌లోకి దిగుతుంది.ఇష్టమైన డ్రింక్ కనుక ఫుల్ జోష్‌గా ఎంట్రీ ఇచ్చిన వాళ్లకు ఆ బిజినెస్ అంత ఈజీ కాదని అర్థమవుతోంది. అప్పటికే ఆ రంగంలో ఉన్న పోటీని, పాలిటిక్స్‌ను ఎలా ఎదుర్కొన్నారు.. సక్సెస్ అయ్యారా లేదా అన్నది మిగతా కథ. జావేద్ జాఫేరి, నకుల్ మెహతా, నీరజ్ కాబీ, శ్వేతా తివారీ, సూఫీ మోటీవాలా, రణ్‌విజయ్ సింగ్ ఇతర ముఖ్యపాత్రలు పోషించారు. కరణ్ జోహార్, అదర్ పూనావాలా, అపూర్వ మెహతా నిర్మించారు. సెప్టెంబర్ 12 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఇది స్ట్రీమింగ్ కానుంది.

## శంకరవరప్రసాద్‌తో వెంకీ చేతులు కలిపేది అప్పుడే!

‘మన శంకరవరప్రసాద్ గారు’గా సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. హీరో వెంకటేశ్ ఇందులో ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నట్లు అనిల్ ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమా కోసం ఆయన వచ్చే నెల మధ్య నుంచి సెట్లోకి అడుగు పెట్టనున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లో మొదలు కానున్న ఈ కొత్త షెడ్యూల్ కోసం ఇప్పటికే సన్నాహాలు మొదలయ్యాయి. ఈ కథలో వెంకీ పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉందని.. చిరుతో పాటతో పాటు యాక్షన్ సీక్వెన్స్‌లోనూ భాగమయ్యే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. వినోదం, యాక్షన్ అంశాల మేళవింపుతో సాగే ఈ కుటుంబ కథా చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.



## అక్షయ్‌కుమార్- సైఫ్ మూవీలో హీరోయిన్‌గా.. ఎవరీ సయామీ ఖేర్?



దాదాపు 17 ఏళ్ల తర్వాత బాలీవుడ్ స్టార్ హీరోలు అక్షయ్‌కుమార్ - సైఫ్ అలీఖాన్ మళ్లీ కలిసి నటిస్తున్నారు. ఇటీవల ప్రారంభమైన ఈ సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటిస్తారా? అన్న ప్రశ్నకు సమాధానం వచ్చింది. ఈ మూవీలో సయామీ ఖేర్ ఛాన్స్ దక్కించుకుంది. “ఎవరి సినిమాలు చూస్తూ పెరిగానో.. ఇప్పుడు వారితోనే కలిసి నటిస్తుండటం చాలా సంతోషంగా ఉంది. ఇది నేను ఊహించనిది” అని అంటోన్న సయామీ ఖేర్ గురించి కొన్ని విశేషాలివీ..

### టాలీవుడ్‌తో మొదలైన నట ప్రయాణం..

నాసిక్‌కు చెందిన సయామీ తెలుగు సినిమాతోనే నటిగా పరిచయమైంది. ఆమె నటించిన తొలి చిత్రం ‘రేయ్’. ‘వైల్డ్‌డాగ్’, ‘హైవే’ సినిమాల్లో కీలక పాత్రలతో తెలుగు ఆడియన్స్‌కు మరింత చేరువైంది. కొన్నాళ్లుగా బాలీవుడ్‌లోనే బిజీగా ఉంటోంది. ‘ఘూమర్’ సినిమాలో క్రికెటర్ కావాలనే తన కలను నెరవేర్చుకునే దివ్యాంగురాలిగా నటించి, స్ఫూర్తినిచ్చింది. ఉత్తమ నటిగా ‘ఐకానిక్ గోల్డ్ అవార్డు’ అందుకుంది. కొన్ని నెలల క్రితం విడుదలైన ‘జాట్’లో పోలీస్ ఆఫీసర్‌గా అదరగొట్టింది. ఇలా.. సుమారు పదేళ్ల కెరీర్‌లో తక్కువ సినిమాలే చేసినా తనదైన ముద్ర వేసింది. ఫిట్‌నెస్‌కు అధిక ప్రాధాన్యమిచ్చే సయామీ ‘రా’ ఏజెంట్ పాత్రలకు పెట్టింది పేరు. ‘వైల్డ్‌డాగ్’ సినిమా, ‘స్పెషల్ ఓపీఎస్’ వెబ్‌సిరీస్‌లు అందుకు నిదర్శనం.

### సినీ నేపథ్య కుటుంబం..

తండ్రి అద్వైత్ ఖేర్ అప్పట్లో మోడల్. తల్లి ఉత్తర.. 80ల్లో అందాల కిరీటం దక్కించుకుంది. చెల్లి సంస్కృతి ఖేర్. మరాఠీ చిత్రాల్లో నటిస్తోంది. దివంగత నటి ఉషాకిరణ్ మనవరాలే ఈ సయామీ. నటి తన్వీ అజ్మీకి మేనకోడలు. సినీ నేపథ్య కుటుంబం కావడంతో డిగ్రీ పూర్తయ్యాక సయామీ రంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టింది.

### ఆటల్లోనూ మేటి..

ఈ బ్యూటీ ఆటల్లోనూ మేటి అనిపించుకుంది. ట్రయథ్లాన్ పోటీల్లో చురుకుగా పాల్గొనే ఆమె.. ఏడాది వ్యవధిలో రెండు సార్లు ‘ఐరన్‌మ్యాన్ 70.3’ ట్రయథ్లాన్‌ను పూర్తి చేసిన తొలి భారతీయ నటిగా రికార్డు నెలకొల్పింది. ‘ఐరన్‌మ్యాన్ 70.3’.. ఈ పోటీని ‘హాఫ్ ఐరన్‌మ్యాన్’గానూ పిలుస్తారు. ఈ ప్రఖ్యాత రేసును ‘ప్రపంచ ట్రయథ్లాన్ కార్పొరేషన్’ నిర్వహిస్తుంటుంది. ఇందులో భాగంగా ఈత (1.9 కి.మీ), సైక్లింగ్ (90 కి.మీ), పరుగు (21.1 కి.మీ).. ఈ మూడు క్రీడల్లో వరుసగా పాల్గొనాల్సి ఉంటుంది.

## పుట్టినరోజే.. నిశ్చితార్థ వేడుక



కథానాయకుడు విశాల్ శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా శుభవార్త వినిపించారు. తన ప్రేయసి.. నటి ధన్సికతో త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నట్లు ప్రకటించారు. శుక్రవారమే తమ నిశ్చితార్థ వేడుక జరిగినట్లు తెలియజేస్తూ.. అభిమానులతో ఫొటోల్ని పంచుకున్నారు. పుట్టినరోజు నాడే నిశ్చితార్థం జరగడం ఎంతో ఆనందంగా ఉందని.. కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ వేడుక జరిగిందని.. తమ జంటకు అందరి ఆశీస్సులు కావాలని.. త్వరలోనే పెళ్లి తేదీని ప్రకటిస్తానని విశాల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రజనీకాంత్ ‘కబాలి’ చిత్రంలో కీలక పాత్రలో మెరిసి అందరికీ దగ్గరైంది ధన్సిక. ఆ తర్వాత ‘షికారు’, ‘అంతిమ తీర్పు’, ‘దక్షిణ’ తదితర చిత్రాల్లో నటించింది. ఆ మధ్య ‘యోగి దా’ ట్రైలర్ వేడుకలో విశాల్ - ధన్సిక తమ ప్రేమను తొలిసారి మీడియాతో పంచుకున్నారు.